శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని గిరిజనలు అభివృద్ధి సాధించాలి : మేయర్ స్రవంతి



**నెల్లూరు కార్పొరేషన్,ఆగష్టు 9,ప్రభాత వార్త :** ఆదివాసి దినోత్సవ సందర్భంగా శుక్రవారం గిరిజన భవన్‌లో జరిగిన సభలో ముఖ్య అతిథులుగా మేయర్ స్రవంతి,జిల్లా పరిషత్ చైర్మన్ అరుణమ్మ,జిల్లా కలెక్టర్ ఆనంద్ గిరిజన నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాయని ఈ అవకాశాలను అందిపుచ్చుకొని అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ప్రభుత్వ పథకాల పట్ల సమాజంలో ఉన్నటువంటి అవగాహనను పెంచుకున్నప్పుడు గిరిజనలు అభివృద్ధి కోసం జీవితాలను త్యాగం చేసిన మహనీయులు త్యాగానికి ఫలితం మని,ఇలాంటి రోజునే ఆదివాసీలకు సార్ధకత ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## మూడు దశాబ్దాలు జిల్లాతో అనుబంధం ఉంది
### ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



**వెంకటాచలం ఆగస్టు 9 ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాతో నాకు మూడు దశాబ్దాలు అనుబంధం ఉందిని విద్యార్ధి దశ నుండి జిల్లాలో తిరగం జరిగిందని నెల్లూరు జిల్లా నాకు పుట్టినిల్లు లాంటిందిని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రికి జిల్లా బిజేపి నాయకులు కిలారి వెంకటస్వామి కల్యాణ మండపములో కార్యకర్తలతో సమావేశము నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లడుతూ ఐదు మంది ఎమ్మెల్యేలను హత్య చేసిన దర్మవరం లో పోటి చేస్తుంటే నెల్లూరు జిల్లా నుండి అనేక మంది కార్యకర్తలు వచ్చి నాకు మద్దతుగా ప్రచారం చేసి నా గెలుపుకు కృషి చేశారన్నారు. జిల్లాకు నాకు చాల సంబందాలు ఉన్నాయని జిల్లా అంటే నాకు ఎంతో ఇష్ట అన్నారు.అందరు క్రమశిక్షణ బారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. దేశంలో నరేంద్రమోడి నాయకత్వంలో రాష్ట్రాలు అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.మంత్రి పదవి అంటే పూల కీటం కాదని ఎంతో భాద్యతతో కూడుకున్న పదివి అన్నారు. జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, కిసాన్ ఉపాద్యాక్షులు సురేష్‌రెడ్డి,రాష్ట్ర ప్రదాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి, కందుకూరు సత్యనారయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్‌కుమార్, బాజపా నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## పరిహారం ఇప్పించాలని వెంకయ్యనాయడుకి వినతి



**వెంకటాచలం ఆగస్టు 9 ప్రభాతవార్త :** ఎన్ సిఆర్‌టికి కేంద్ర సంస్థ తీసుకున్న గ్రామ రైతులకు నష్టపరిమరం వెంటనే మంజూరు చేయాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయడుకి గ్రామస్తులు విన్నపించారు.దీంతో వెంకయ్యనాయడు ఫోన్ ద్వారా రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ పోలా భాస్కర్,జిల్లా కలెక్టర్ ఆనంద్‌తో మాట్లడారు. వెంటనే రైతులకు పరిహారం ఇవ్వాలని కోరారు. గ్రామంలో ఉన్న కమ్యూనిటి హాల్ ప్రహరి నిర్మాణంకు నిదులు మంజూరు చేయాలని కోరారు. కందిమల్లి శ్రీనివాసులు నాయడు, బట్టేపాటి శ్రీనివాసులు నాయడు, వర్దగళ్ల వెంకటేశ్వర్లు,ఆరుముళ్ల మురళీ తదితరులు పాల్గోన్నారు.

## జనన, మరణ దస్త్రాలు పరిశీలించిన డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు

**నెల్లూరు కార్పొరేషన్,ఆగష్టు 9,ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా పర్యటన లో భాగంగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ విజయవాడ వారి కార్యాలయంలో నుండి వచ్చిన డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు శుక్రవారం నెల్లూరు నగరపాలక సంస్థ లోని హెల్త్ విభాగంకు సంబంధించిన జనన,మరణ దస్త్రాలను పరిశీలించారు.రికార్డులన్నీ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆర్డర్ లో ఉన్నాయి ప్రశంసించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి,లోటస్ హాస్పిట్,నారాయణ హాస్పిటల్ నందు హెచ్ ఎం ఐ ఎస్ రిపోర్టులు నమోదు విధానము,జనన మరణనమోదు ప్రక్రియ సంబంధిత పత్రములు తనిఖీలు చేశామని వివరించారు.వారివెంట నెల్లూరు నగరపాలక సంస్థ డి.ఎస్.ఓ మల్లికార్జున రావు,డి.పి.ఎ ప్రత్యూష ఎల్.డి.సి కంప్యూటర్ ఆపరేటర్ నాగరాజు తదితరులు ఉన్నారు.

## జిల్లాలో పలువురు ఎస్‌ఐల బదిలీ

**నెల్లూరు క్రైం, ఆగస్టు 9, ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా పలువురు ఎస్‌ఐలను బదిలీ చేస్తూ ఎస్పి కృష్ణకాంత్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జలదంకి ఎస్‌ఐ ఆదిలక్ష్మిని దుత్తలూరుకు, దుత్తలూరు ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న ఎం. ఉమాశంకర్‌ని కలిగిరికి, కలిగిరిలో ఉన్న సి. సంతోష్ రెడ్డిని నెల్లూరు విఆర్‌కు బదిలీ చేశారు. బిట్రగుంట ఎస్‌ఐ కె. భోజ్యాని కొండాపురం స్టేషన్‌కు, అక్కడ ఉన్న బి. మహేంద్రను నెల్లూరు విఆర్‌కు బదిలీ చేశారు. సంగం ఎస్‌ఐ కె. నాగార్జున రెడ్డిని ఇందుకూరుపేట ఎస్‌ఐగా, అక్కడ ఎస్‌ఐగా ఉన్న జి. వీరేంద్రబాబును తోటపల్లి గూడూరుకు బదిలీ చేశారు. తోటపల్లి గూడూరు ఎస్‌ఐ జంపని కుమార్‌ని దగదర్తికి, దగదర్తిలో ఉన్న కె. మరీదు నాయుడుని కందుకూరు టౌన్ పోలీస్ స్టేషన్‌కు, అక్కడ ఉన్న ఆనంద భాస్కర్‌ను నెల్లూరు విఆర్‌కు బదిలీ చేశారు. వలేటివారిపాలెం ఎస్‌ఐ పి. నరేష్‌ను విడవలూరుకు, విడవలూరులో ఉన్న ఎస్‌ఐ రాజాని విఆర్‌కు, మర్రిపాడు ఎస్‌ఐ టి. విశ్వనాథ రెడ్డిని ముత్తుకూరు స్టేషన్‌కి బదిలీ చేశారు. నార్త్ ట్రాఫిక్ ఎస్‌ఐ మోర్ల శివశంకరరావును రాపూర్ స్టేషన్‌కు, అక్కడ ఉన్న ఎస్‌ఐ మాల్యాద్రిని నెల్లూరు విఆర్‌కి, అల్లూరు ఎస్‌ఐ పి. శ్రీనివాసులు రెడ్డిని ఆత్మకూరుకు, అక్కడ ఎస్‌ఐగా ఉన్న ముత్యాలరావును విఆర్‌కు బదిలీ చేశారు. చిన్న బజారు ఎస్‌ఐ ఏ. సైదులు ని ఏఎస్ పేట ఎస్‌ఐగా, అక్కడ పనిచేస్తున్న కె. ప్రసాద్ రెడ్డిని విఆర్‌కు, సీతారాంపురం ఎస్‌ఐకి అనూషను సోమశిల స్టేషన్‌కు, సోమలలో ఎస్‌ఐగా ఉన్న వి. సుబ్బారావును నెల్లూరు విఆర్‌కు బదిలీ చేస్తూ ఎస్పి ఉత్తర్వులు జారీ చేశారు.

## పంచాయతీ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి



**వింజమూరు, ఆగష్టు 9, ప్రభాతవార్త :** వింజమూరు మేజర్ పంచాయతీ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు సర్పంచ్ నల్లగొండ్ల సుజన, ఉప సర్పంచ్ ఎం.జయలక్ష్మి తెలిపారు. శుక్రవారం పంచాయతీ సాధారణ సర్వసభ్య సమావేశంలో కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి పంచాయతీ అభివృద్ధి చేపట్టాల్సిన పనులపై సభ్యులకు వివరించారు. పంచాయతీ సమావేశంలో 17 అజెండాలు తీర్మాణాలను సభ దృష్టిలో ఉంచారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల వార్డు సభ్యులు వింజమూరు పంచాయతీ పరిధిలో పారిశుధ్యం అపరిశుభ్రంగా తాండవిస్తుందని, సైడు కాలువల్లో చెత్త పేరుకుపోయి మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతుందని వార్డు సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. అంతే కాకుండా పలు చోట్ల విద్యుత్ లైట్లు వెలగడం లేదని, రాత్రి సమయంలో దోమలు విపరీతంగా పెరిగి అనేక ప్రాంతాల వాసులు ఆసుపత్రి పాలవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీలో కూలీలు సరిపడనంత మంది హాజరు కాకపోవడంతో ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరించుకుంటూ వస్తున్నామని, అంతే కాకుండా గత కొద్ది నెలలుగా పంచాయతీ కూలీలకు జీతాలు చెల్లింపుల్లో ఆలస్యమవడంతో కూలీలు సక్రమంగా రావడం లేదని, అధికారులు సహకరించి పంచాయతీ కార్మికులకు సకాలంలో జీతాలు అందజేసి చేత పనులు చేయించేందుకు వీలుంటుందన్నారు. జీబీకేఆర్ ఎంపీటీసీ సభ్యురాలు భవాని తమ ప్రాంతంలో పారిశుధ్యం, వీధిలైట్లు అంతర్గత రోడ్ల సమస్యలు ఉన్నప్పటికి పరిష్కరించాలని కోరుతున్నా ఎలాంటి చర్యలు చేపట్టలేదని సభ దృష్టికి తెచ్చింది. దాంతో సర్పంచ్ ఒక జీబీకేఆర్ ఎస్సీ కాలనీలోనే పది లక్షల మేర పనులు చేయడం జరిగిందని సభలో సభ్యుల ప్రాంతాల్లోని సమస్యలు కూడా పరిష్కరించాల్సి ఉందని, కనుక సమస్యలు అధికంగా ఉన్న చోట దృష్టి సారించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

## ఆత్మకూరు తహసిల్దార్‌ను కలిసిన టిడిపి నాయకులు



**ఆత్మకూరు,ఆగస్ట్9,ప్రభాతవార్త :** నూతనంగా ఆత్మకూరుకు బదిలీపై వచ్చిన తహసిల్దార్ వి.సుధీర్‌ను స్థానిక రెవెన్యూ కార్యాలయంలో టిడిపి నాయకులు శాలువాలు, బొకేలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు సుంకర పెంచలయ్య చౌదరి, ఆత్మకూరు రూరల్ మండల టిడిపి నాయకులు కేతా విజయభాస్కర్‌రెడ్డి, తెలుగు యువత నాయకులు తలచీరు బాబునాయుడు, రైతు సంఘ నాయకులు మద్దినేని నారాయణ, అప్పారావుపాళెం నాయకులు చంద్ర మల్లికార్జుననాయుడు, నావినేని పెంచలనాయుడు, నువ్వురుపాడు నాయకులు కొండ్రెడ్డిరమణారెడ్డి, పమిడిపాడు నాయకులు మాదాల శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్‌తో అబ్దుల్ అజీజ్ బేటి



**నెల్లూరు (వైద్యం), ఆగష్టు9, ప్రభాతవార్త :** రాష్ట వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను శుక్రవారం నెల్లూరు పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ ఆద్యక్షుడు అబ్దుల్ అజీజ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నెల్లూరు ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించేందుకు వచ్చిన మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను ఆర్ అండ్ బీ బంగ్లాలో కలసిన అబ్దుల్ అజీజ్ ఆయనకు శాలువా కప్పి,బోకే అందజేసి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మంత్రితో పలువిషయాలపై చర్చించారు. ఈయన వెంట ఆయన సోదరుడు అబ్దుల్ జలీల్ వున్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందు ప్రత్యేక చర్యలు
### రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్‌యాదవ్





**వెంకటాచలం ఆగస్టు 9 ప్రభాతవార్త :** ప్రభుత్వ అసుపత్రిల్లో మౌళిక వసతులు మెడికల్ ఎక్విప్‌మెంట్స్ ఏర్పాట్లుపై ప్రత్యేక చర్యలు చేపట్టనట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి నెల్లూరు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పౌండేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన బయ్యా సరోజనమ్మ లయన్స్ పినాకిని డయాలసిస్ సెంటర్‌ను మంత్రి సత్యకుమార్,రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లడుతూ అదికారం చేపట్టిన రెండు నెలల్లోనే కార్పరేట్ హాస్పటిల్‌కు దీటుగా ప్రభుత్వ అసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించామన్నారు.త్వరలో వైద్యశాఖలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తి చేస్తామన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రోగుల సహాయం కోసం సెంట్రలైజ్ హెల్పడెస్క ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. పోదలకూరు, వింజమూరు ఆరోగ్య కేంద్రాల్లో డయాలసిస్ సెంటర్‌లు ఏర్పాటు చేస్తాబమని మంత్రి తెలిపారు.డయాలసిస్ సెంటర్లకు దాతలు ముందుకు రావలన్నారు. అనంతరం ప్రభుత్వ అసుపత్రిలో వైద్యదికారులతో పురపాలక శాఖ మంత్రి నారాయణ, సత్యకుమార్ సమీక్ష నిర్వహించారు. అసుపత్రిలో ఉన్న సమస్యలను డిపార్టమెంట్ వారిగా మంత్రులకు అదికారులు వివరించారు. త్వరిగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగుల ఇప్పిస్తామని నగదు వసూలు చేసిన బాదితునిపై పోలీసులు కేసు నమోదు చేసి ఆరెస్ట చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

# సమస్యలుతో పోటెత్తిన అర్జీదారులు





**నెల్లూరు అర్బన్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా పనిచేసి నిజమైన ప్రజాపాలనకు నాంది పలుకుతామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో కలిసి మంత్రి నారాయణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జిల్లా ఎస్పి కృష్ణ కాంత్, ఇంచార్జి జాయింట్ కలెక్టర్ సూర్యతేజ పాల్గొన్నారు. స్వయంగా రాష్ట్ర మంత్రి ప్రజా పరిష్కార వేదిక నిర్వహించడంతో అర్జీదారులు పొటెత్తారు. పడారుపల్లి చెందిన దివ్యాంగురాలు పార్వతి అనే మహిళను దూరంగా చూసిన మంత్రి నారాయణ కలెక్టర్‌ను వెంటబెట్టుకుని స్వయంగా ఆమె వద్దకు వెళ్లి అర్జీ తీసుకుని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నామని, కేవలం మొక్కుబడిగా అర్జీలు స్వీకరించడం కాకుండా అవకాశం ఉన్నంత మేరకు ఆయా అర్జీలకు తక్షణ పరిష్కారం చూపుతున్నామన్నారు. సమస్య తీవ్రతను బట్టి కొన్నింటిని క్షేత్రస్థాయిలో పరిశీలనకు పంపుతున్నామని, రాష్ట్ర స్థాయిలో పరిష్కారమయ్యే దరఖాస్తులను అక్కడికి పంపడం జరుగుతుందన్నారు. ఎక్కువగా రెవెన్యూ పరమైన సమస్యలు వస్తున్నాయన్నారు. అస్తవ్యస్తమైన పాలనను గాడిలో పెట్టి ప్రజా సమస్యలకు నాణ్యమైన పరిష్కారాన్ని చూపి నిజమైన ప్రజా పరిపాలనకు నాంది పలుకుతామన్నారు. జగనన్న లే అవుట్‌లలో జరిగిన అక్రమాలపై తప్పనిసరిగా చర్యలు ఉంటాయని, అదే విధంగా నెల్లూరు మున్సిపల్ కార్యాలయం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జరిగిన ఫోర్జరీ సంఘటనలపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని పాత్రికేయుల ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్‌ఈ కృష్ణమోహన్, డిపిఓ సుస్మిత, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శర్మద, డిఈవో రామారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యతోనే గిరిజనుల అభ్యున్నతి : జడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ

### ఎటువంటి ఆధారాలు లేని గిరిజనులకు ఆధార్ కార్డులు : కలెక్టర్ ఆనంద్
### ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** గిరిజనులందరూ చదువుకుని అభివృద్ధి చెందాలని, విద్యతోనే ఏదైనా సాధ్యమనే విషయాన్ని గిరిజనులకు అర్ధమయ్యేలా వివరించి వారి ఉన్నతికి అందరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. శుక్రవారం ఉదయం నగరంలోని బీవీ నగర్ లో గల గిరిజన సంక్షేమ భవన్‌లో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పి చైర్మన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, ఐటిడిఏ అధికారులు, గిరిజన సంక్షేమ నాయకులు హాజరయ్యారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ ఆనం అరుణమ్మ మాట్లా డుతూ గిరిజనులకు విద్య, వైద్యం అందించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన కుటుంబాల్లో ఇంకా ఆధార్ కార్డులు లేని వారికి ఆధార్ కార్డులు అందించాలన్నారు. రక్తహీనత, ఇతర ఆరోగ్య సమస్యలతో చాలా మంది గిరిజనులు వైద్యం కూడా చేయించుకోలేని దుస్థితిలో ఉన్నారని, వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధార్ క్యాం పులనుగిరిజనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**ఎటువంటి ఆధారాలు లేని గిరిజనులకు ఆధార్ కార్డులు - కలెక్టర్ :** ఎటువంటి ఆధారాలు లేకుండా ఉన్న ఎస్టీలకు బర్త్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డులను ఇప్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు. ఇప్పటికే ఎంపిడిఓలకు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు ద్వారా ఆధార్ కార్డు లేని ఎస్టీల జాబితాలు పంపినట్లు చెప్పారు. ఈ మేరకు నాన్ అవైలబుల్ సర్టిఫికేటు, అఫిడవిట్ తయారు చేసి దరఖాస్తు చేయించాలని ఆర్డివోలు, ఎంపిడి వోలు, తహశీల్దార్లను ఆదేశించినట్లు కలెక్టర్ చెప్పారు. ఆధార్ కార్డులతో ఎస్టీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని అంది, ఆ కుటుంబాలు ఆనందంగా వుంటాయని చెప్పారు. గిరిజన సంఘాల నాయకులు కూడా ఎటువంటి ఆధారాలు లేని గిరిజనులకు సాయం చేసి అధార్ కార్డులు ఇప్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తొలుత విద్యార్థులు ప్రదర్శించిన దింసా నృత్య ప్రదర్శన, ఆదివాసిల నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకు న్నాయి. ఐటిడిఏ పివోపరిమళ, ఎపివో జ్యోత్స్న, గిరిజన సంఘాల నాయకులు కల్లూరి చిన్న పెంచలయ్య, పులి పెంచలయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేయడం వైసిపి నేతలకు తగదు
### రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్‌యాదవ్





**కావలి, ఆగస్టు 9 ప్రభాతవార్త :** వైసిపి పాలనలో విసుగుచెందిన ప్రజలు ఎన్‌డిఏ ప్రభుత్వానికి పట్టం కట్టి మంచి మెజార్టి ఇచ్చి ఆశీర్వదించారని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్‌యాదవ్ తెలిపారు. కావలి పట్టణ ఉత్తర శివార్లలోని మద్దూరుపాడు జాతీయరహదారిపై శుక్రవారం బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు మాజీ జిల్లా అద్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో మంత్రికి అపూర్వ ఘనస్వాగతం లభించింది. క్రేన్ సహాయంతో భారీ గజమాలతో భరత్‌కుమార్ మంత్రిని సత్కరించారు. బిజెపి నేతలతో మంత్రి అల్పాహారం స్వీకరించారు. నాయకులు, కార్యకర్తలు ఆయనకు వినతిపత్రాలు అందచేశారు. నెల్లూరు నగరంలో జరిగే ఆరోగ్యశాఖ సమీక్షాసమావేశాలకు వెళుతున్న మంత్రికి కావలి శివార్లలో భారీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీలు నెరవేర్చేదిశగా పనిచేస్తుంటే తట్టుకోలేని వైసిపి నాయకులు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి దుయ్యబట్టారు. వైసిపి నేతలకు ఇది మంచిపద్దతికాదని హితవుపలికారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వికసిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చేప్రయత్నం చేస్తున్నామన్నారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఆరోగ్యశాఖపరంగా సమస్యలను పరిష్కరిం చేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. నెల్లూరు సమావేశాలకు వెళుతున్న తనకు మార్గమధ్యంలోని కావలిలో భరత్‌కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలకడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్‌డి విల్సన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంచిపాక కమల, ఎస్సిమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింత రంగారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల మురళిక్రిష్ణ నాయుడు, పట్టణ ప్రధానకార్యదర్శి మంద కిరణ్‌కుమార్, కూరాకుల సవీంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు పూనూరు మాధవిరెడ్డి, జిల్లా మహిళామోర్చ ప్రధానకార్యదర్శి బచ్చు లక్ష్మీప్రసన్న, సీనియర్ నాయకులు పల్లపు చిట్టిబాబు, బెల్లంకొండ మాల్యాద్రి, బిజెపి జిల్లా పట్టణ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్యాన్సర్ పై అవగాహన గోడపత్రికను ఆవిష్కరించిన మంత్రి నారాయణ



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో క్యాన్సర్ పై అవగాహన కల్పించుటకు ఏర్పాటు చేసిన గోడ పత్రికను శుక్రవారం నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ నేడు ప్రజలకు క్యాన్సర్ పై అవగాహన ఎంతో అవసరమని 15 ఆగస్టు 2024 నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తుందని ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రభుత్వంతో పాటు రాష్ట్ర స్థాయిలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. గోడ పత్రిక ఆవిష్కరణలో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, ఎస్పి కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ సూర్య తేజ, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరపు సుబ్రమణ్యం ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ మా అసోసియేషన్ ఈ సంవత్సరం అంతా క్యాన్సర్ కారణాలు, ప్లాస్టిక్ వాడుకోవడం వల్ల కలిగే నష్టాలు, పర్యావరణ కాలుష్యంపై అవగాహన కల్పించుటకు నిర్ణయించుకున్నామని, మంత్రి నారాయణ ఆవిష్కరించిన గోడపత్రికను ప్రతి సభ్యుడు ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నందు, సచివాలయాల వద్ద పిహెచ్‌సిల వద్ద, షాపులు వద్ద, జన సమర్ధ కూడళ్ళ వద్ద, ఆర్టీసి, రైల్వే స్టేషన్ దగ్గర అంటించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌పి ప్రధాన కార్యదర్శి గోరింట్లశేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఉప్పలపాటి రామదాసు, నరసాపురం ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దాను కలిసిన వైకాపా నాయకులు



**బుచ్చి ఆగష్టు 9 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నూతన తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన అంబటి రాంబాబును మండల వైసిపి అధ్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, టౌన్ అధ్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మైనార్టీనాయకులు రసూల్క్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు స్వీట్ బాక్స్ అచ్చి శాలువాలు కప్పి సత్కరించారు. మండలంలో పలు రెవిన్యూ సమస్యలు వున్నాయని వాటిని పరిష్కరించాలని కోరారు.

## రైతుల అవసరాలకు ట్రాక్టర్‌ను ఉపయోగిస్తాం - సిఇఒ రమణయ్య



**వింజమూరు, ఆగస్ట్9, ప్రభాతవార్త :** వింజమూరు సొసైటీకి గతంలో ప్రభుత్వం అందజేసిన ట్రాక్టర్‌ను మరమ్మత్తులు చేయించి రైతులకు అందుబాటులోకి తెస్తామని వింజమూరు సొసైటీ సిఇఒ మేకల రమణయ్య తెలిపారు. 2008లో రైతుల అవసరాలకు ట్రాక్టర్‌ను , ఇతర సేద్యపు పరికరాలను అందించిందని అప్పట్లో ట్రాక్టర్‌ను రైతులు వినియోగించుకొని సొసైటీకి చెల్లించాల్సిన నగదును చెల్లించకపోవడంతో ట్రాక్టర్‌ను సొసైటీ కార్యాలయంలో ఉంచారన్నారు. అప్పట్లో గుర్తుతెలియని వ్యక్తులు ట్రాక్టర్ల టైర్లు, బ్యాటరీని దొంగలించడంతో అప్పట్లో ఉన్నతాధికారులకు తెలిపి పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ప్రస్తుతం అన్నదాతకు ట్రాక్టర్‌ను వినియోగించుకునేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి ఉపయోగంలోకి తెస్తామన్నారు.

## స్కూల్ కమిటీ చైర్మెన్‌గా బూదాల



**వింజమూరు, ఆగస్ట్9, ప్రభాతవార్త :** వింజమూరు మండలం నందిగుంట ప్రాథమికోన్నత పాఠశాల విద్యాకమిటీ చైర్మెన్‌గా బూదాల ప్రసాద్, వైస్‌చైర్మెన్‌గా బూదాల సావిత్రిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారిని మండల ఎస్సీ సెల్‌క న్వీనర్ గంగపట్ల వెంగయ్య స్థానిక నేతలతో కలసి అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షుడు గొంగటి రఘునాథరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు సూచనల మేరకు పాఠశాల విద్యాకమిటీ ఎన్నికలను నిర్వహించి టిడిపి సానుభూతిపరులైన బూదాల ప్రసాద్, సావిత్రిలు మెజార్టీ సభ్యులు ఎన్నుకున్నారన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జక్కం మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు మధు ఎన్నికల అధికారి ప్రభాకర్, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ కార్యవర్గ సభ్యులు బూదాల లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు వెంగయ్య, మాజీ విద్యాకమిటీ చైర్మెన్ గంగపట్ల బాలాజీ , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్నేహితుడికి సహాయంగా వెళ్తూ పాస్టర్ దుర్మరణం

**మనుబోలు, ఆగష్టు 9, ప్రభాతవార్త :**



చెన్నై-కలకత్తా 16వ నెంబరు జాతీయ రహదారిపై కొండూరు సత్రం వద్ద గురువారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో తమిళనాడు రాష్ట్రంలోని రాయవేలూరు క్రిస్టియన్ మెడికల్ కాలేజీ దగ్గర ఉన్న పాస్టర్ పుప్పాల ఆవులయ్య చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఇక్కడ క్రిస్టియన్ హాస్పిటల్‌లో పాస్టర్ ఆవులయ్య స్నేహితుడు వరుస వెంకటేష్ వెన్నపూస నొప్పి చికిత్స చేయించుకున్నాడు. వరుస వెంకటేష్ సొంత గ్రామం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా ముదిరి గ్రామం. ముదిరి గ్రామానికి కారులో తన స్నేహితుడు వెంకటేష్‌ను తీసుకొని వెళ్తుండగా వేగంగా వెళ్తున్న కారు ఆగిఉన్న లారీ వెనుక ఢీకొంది. ఈ ప్రమాదంలో పాస్టర్ ఆవులయ్య తీవ్రంగా గాయపడి నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చనిపోయినట్లు ఎస్పై అజయ్‌కుమార్ తెలిపారు. పాస్టర్ ఆవులయ్యకు ఇద్దరు మగపిల్లలు, ఒక ఆడ పిల్ల సంతానం అని, తమిళనాడులో పాస్టర్‌గా పని చేస్తూ స్నేహితుడికి సహాయ పడుతూ ప్రాణాలు విడిచాడు. పాస్టర్ మృతితో ఆయన కుటుంబంలో ఆయన నివసిస్తున్న ప్రాంతంలోని చర్చిలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. దేవుని సేవలో కొనసాగుతున్న పాస్టర్ మృతి పట్ల అక్కడ క్రైస్తవ కుటుంబాల వారు శోకసముద్రంలో మునిగిపోయారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి శుక్రవారం తమిళనాడుకు తరలించారు. ఎస్సై అజయ్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వైద్య ఆరోగ్య శాఖా మంత్రిని కలిసిన బిజెపి నేతలు



**చేజర్ల ఆగష్టు 9 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి వై సత్యకుమార్‌యాదవ్ నెల్లూరుకి విచ్చేయడంతో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నేతలు. ఈ సందర్భంగా సత్యకుమార్‌యాదవ్‌ను పూలబుక్కేలతో సన్మానించారు. అనంతరం చేజర్ల మండలంలో వున్న ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రాల కనీస వసతులపై వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్‌నాయకులు జిల్లా ఉపాధ్యాక్షులు బత్తల కృష్ణయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్యనాయుడు, తెల్లపాటి వెంకటరామానాయుడు, మండల బిజెపి అధ్యక్షులు గుండాల విజయబాస్కర్‌రెడ్డి, కామంచి భద్రయ్య, అల్లంపాటి నారాయణరెడ్డి, బిజెపినాయకులు పాల్గొన్నారు.

## బిజెపి నేత బ్రహ్మానందం జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, ఆగస్టు 9 ప్రభాతవార్త :** బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం జన్మదిన వేడుకల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. బ్రహ్మానందంను దుశ్శాలువాతో సత్కరించి జన్మదిన కేక్‌ను తినిపించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలు గుర్తుచేశారు. కావలి జవహర్‌భారతి కళాశాలలో చదివే రోజుల్లో చేసిన సరదాలను ఆయన పంచుకున్నారు. ఏబివిపి నాయకులుగా బ్రహ్మానందం నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకున్నారన్నారు. నమ్ముకున్న సిద్ధాంతం, పట్టుదల కోసం బ్రహ్మానందం పనిచేశారన్నారు. వారిద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యాన్ని చెబుతూ ఎమ్మెల్యే సరదాగా అందరిని నవ్వించారు. ఒకే పార్టీలో కొనసాగుతున్న బ్రహ్మానందం ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. బ్రహ్మానందం మాట్లాడుతూ ఎమ్మెల్యే హోదాలో తన పుట్టిన రోజు వేడుకలకు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అన్న ఎమ్మెల్యే కావడం కోసం చేసిన కృషి ఎంతో ఆనందాన్నిచ్చిందన్నారు. ఆరోజుల్లో కళాశాలలో ఉన్న అనుబంధాలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, బిజెపి నేతలు పల్లపు చిట్టిబాబు, అంచిపాక కమల, పూనూరు మాధవిరెడ్డి, టిడిపి నేత కండ్లగుంట మధుబాబునాయుడు, జయప్రతాప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో ఇండస్‌ఇండ్ బ్యాంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, ఆగస్టు 9 ప్రభాతవార్త :** కావలి పట్టణ జాతీయ రహదారిపై తహశీల్దారు కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన ఇండస్‌ఇండ్ బ్యాంకును శుక్రవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ప్రారంభించారు. కస్టమర్లకు మెరుగైన సేవలు త్వరితగతిన అందించి ప్రశంసలు అందుకోవాలని బ్యాంకు నిర్వాహకులను కోరారు. మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

## ఇందుకూరుపేట ఎస్సైగా నాగార్జునరెడ్డి



**ఇందుకూరుపేట, ఆగష్టు 9, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట ఎస్సైగా కే.నాగార్జునరెడ్డి నియమితులయ్యారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వీరేంద్రబాబును టీపీ గూడూరుకి బదిలీ చేసినట్లు శుక్రవారం జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు.

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన బుచ్చినేతలు



**బుచ్చి ఆగష్టు 9 ప్రభాతవార్త :** బిజెపి కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖా మంత్రి వై .సత్యకుమార్‌యాదవ్‌ని బుచ్చిరెడ్డిపాళెం బిజెపి నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. కిలారి వెంకటస్వామి నాయుడు కళ్యాణ మండపానికి విచ్చేసిన సందర్భంగా మంత్రిని కలిసి బుచ్చి వైద్యశాల విషయం వివరించారు. బుచ్చిరెడ్డిపాళెంలో ని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు హాస్పటల్ సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు మంచి వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, మెరుగైన వైద్యసేవలు అందించడానికి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీ అధ్యక్షులు రామిశెట్టి మోహన్‌బాబు, జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి గంగపట్నం, శ్రీనివాస్‌తేజ, మండలాధ్యక్షులు గోలి సురేంద్ర, మండల కార్యదర్శి కోణం శ్రీనివాసులు, ఆటో యూనియన్‌నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## టిజెఎన్ జడ్పీహెచ్‌ఎస్‌లో భోజనశాల నిర్మాణానికి భూమిపూజ




**అనంతసాగరం, ఆగస్ట్9, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అనంతసాగరంలో ని టిజెఎన్‌జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం భోజనశాల నిర్మాణం కొరకు శుక్రవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భూమి పూజ చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ దాతలు పూర్వ విద్యార్థులు కీ.శే.కోలా ఓబయ్య, కోలా పెంచలయ్య చారిటబుల్ ట్రస్ట్ వారి కుమారులు కోలాచంద్రమోహన్ సహకారంతో నిర్మించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పెయ్యల సంపూర్ణ , ఎంపిటిసి సభ్యులు సుధాకర్‌రెడ్డి, ఎంఇఒ 2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు మెట్టుకూరు సుబ్బారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు నర్సింహులు, ఎస్‌ఎంసి చైర్మెన్ రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్‌ప్లాంట్ ప్రారంభం



**వింజమూరు, ఆగస్ట్9, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని కొత్తూరులో రిలయన్స్ ఫౌండేషన్ ఆర్థికసాయంతో ధరణి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్ఒ ప్లాంట్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ధరణిసేవా సమితి ప్రతినిధి యల్లాల రఘురామిరెడ్డి మాట్లాడుతూ తన సోదరుడు ప్రొఫెసర్ యల్లాల వెంకటరామిరెడ్డి కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ పారిశ్రామిక కమిటీ అనుమతుల సభ్యుడు కావడంతో ఈప్రాంత ప్రజల దాహార్తిని తీర్చేందుకు వివిధరకాలుగా సేవా కార్యక్రమాలను ధరణి సేవా సమితి ఆధ్వర్యంలో మేనేజింగ్ ట్రస్టీ యల్లాల మంజుల చొరవతో చేపడుతున్నారన్నారు. కొత్తూరులో రిలయన్స్ వితరణతో ఏర్పాటు చేసిన ఈవాటర్‌ప్లాంట్ ఈప్రాంత ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. బుక్కాపురం, కాటేపల్లి, శంఖవరం ,నడిమూరు, కొత్తూరు, నెల్లూరులో ని జయభారత్ హాస్పెటల్, మాముదూరు , మహిమలూరు, కంబంపాడు , డిసిపల్లి, చేజర్ల, ఉలవపల్లి, బుచ్చిరెడ్డిపాళెం, విక్రమసింహపురి విశ్వవిద్యాలయంతదితర 14ప్రాంతాల్లో దాదాపు 70లక్షల రూపాయల విలువైన 2వేల లీటర్ల ఆర్ఒ ప్లాంట్లు ఇండియన్‌ఆయిల్ కార్పోరేషన్, వేదాంత ఆయిల్ కంపెనీ, రిలయన్స్, కోరమాండల్, నయారా , స్పిక్ జెసెన్స్ తదితర కార్పోరేట్ రెస్పాన్స్ బులిటీ రెస్పాన్స్ ద్వారా ఈ ప్లాంట్‌లను ఏర్పాటు చేశారన్నారు. ఈప్లాంట్ ప్రారంభోత్సవానికి జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, టిడిపి నాయకులు గూడా నరసారెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, బిజెపి నాయకులు గున్నం ప్రసాద్‌రెడ్డి, వైసిపి నాయకులు విజయకుమార్‌రెడ్డి, గణపం రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యల్లాల శ్రీనివాసులురెడ్డి, రేవనూరు చిన్నబ్బయ్య, రేవనూరి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సూక్ష్మ జీవుల అభివృద్ధిపై గోనుపల్లిలో రైతులకు అవగాహన



**గోనుపల్లి(రాపూరు), ఆగష్టు9ప్రభాతవార్త :** భూములలో సూక్ష్మ జీవుల అభివృద్ధిపై గోనుపల్లిలో శుక్రవారం వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పించారు. పోదలకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శివ నాయక్, అడిషనల్ డిస్ట్రిక్ ప్రాజెక్ట్ మేనేజర్ మునిరత్నం, యం.టి సుబ్బయ్యలు ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామానికి చెందిన రైతు లక్కాకుల మళ్ళీశ్వరమ్మ పొలంలో15 రకాలైన పంట విత్తనాలు సజ్జలు, రాగులు, జొన్నలు, అలసంద, పెసర, ముడిశనగలు, కొర్రలు, ఆవాలు, గోగులు, బొండా, అరికలు, అనుములు ,పిల్లిపెసర, ఉలవలు, మొక్కజొన్నలు వంటి 15 రకాలైన విత్తనశుద్ధి చేసిన పొలలంలోచల్లించారు. వీటి ద్వారా భూమిలో పోషకాలు చేరి సేంద్రియ పదార్థములు ఎక్కువ మోతాదులో భూమికి అందిస్తుందన్నారు. దీని వలన సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది పంట బాగా పండుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయదాకారి సోమసుంధర్, పలువురు రైతులు వున్నారు.

## రేపు రాపూరులో మదిగల విజయోత్సవ సభకు ఎమ్మెల్యే రాక



**తెగచర్ల(రాపూరు), ఆగష్టు9ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులో ఆదివారం నిర్వహించే మాదిగల విజయోత్సవ సభకు ముఖ్య అతిధిగా వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ రానున్నారని ఎమ్మార్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రంగయ్య మాదిగ తెలిపారు. శుక్రవారం ఆయన తెగచర్ల గ్రామంలో పర్యటించి మాదిగల విజయోత్సవ సభకు పెద్ద ఎత్తున మాదిగ సోదరులు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. మాదిగలు 30 సంవత్సరాలుగా చేస్తున్న పోరాటానికిఇ మద్దతు ఇచ్చి న్యాయవ్యవస్థలో న్యాయం వుందని అ న్యాయం మాదిగల వైపు వుంది కావున వర్గీకరణచేసే అధికారాన్ని రాష్టాలకు కేటాయిస్తూ దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఈ నెల 1వ తేది తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ తీర్పు మాదిగల జీవితాల్లో వెలుగునింపిందన్నారు. గత ఎన్నికలలో ఎమ్మార్పిఎస్ కూటమికి మద్దతు ఇచ్చి వారి అభ్యర్థుల గెలుపు కోసం సర్వశక్తులు వడ్డిందన్నారు. గతంలో ఎస్సీ వర్గీకరణ చేసింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆ సమయంలో మాదిగలకు 22 వేల ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. ఇందుకు కారణం తెలుగుదేశం పార్టీయే కారణమని అందువల్ల ఈ విజయోత్సవ సభకు కూటమి నేతలందర్ని అహ్వానిస్తున్నామని చెప్పారు. ఈ సభను విజయవంతం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి మాదిగ బిడ్డ మీద వుందని ప్రతి ఒక్కరు ఈ సభను విజయవంతం చేయాలని కోరారు.

## వైద్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు అభినందనలు



**ఇందుకూరుపేట, ఆగష్టు 9, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు కైలాసం శ్రీనివాసులురెడ్డి నెల్లూరులోని కిలారి తిరుపతినాయుడు కళ్యాణ మండపంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్యకుమార్ యాదవ్ తొలిసారి జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా ఆయనను కలిసి శుక్రవారం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు మారుబోయిన శ్రీనివాసులు, ఇండ్ల రాఘవేంద్ర, ఇందుకూరుపేట మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ ప్రారంభం



**వింజమూరు, ఆగస్ట్9, ప్రభాతవార్త :** వింజమూరు పట్టణంలో విఆర్ ఫంక్షన్ ప్లాజాకు ఎదురుగా అన్న క్యాంటీన్‌ను శుక్రవారం నియోజకవర్గ స్థాయి టిడిపి ముఖ్యనేతలు ప్రారంభించారు. కాంటీన్ ప్రారంభానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి , జిల్లాపరిషత్ మాజీ చైర్మెన్ చెంచలబాబు యాదవ్, పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ మాజీ చైర్మెన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, కాకర్ల వెంకట్ , సాంబయ్యలు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో పేద ప్రజల ఆకలితీరుస్తున్న అన్న కాంటీన్‌ను గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిలిపివేసినా సేవా దృక్పదంతో ఈప్రాంతంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్‌ను ప్రస్తుత ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గత ప్రభుత్వ హయాంలోనే అన్న కాంటీన్‌ను ఏర్పాటు చేసి 5రూపాయలకే రుచికరమైన భోజనాన్ని అందించి అన్నదాతగా నిలిచారన్నారు. ఎన్నికల కోడ్ వచ్చేంతవరకు నిరంతరం అన్న కాంటీన్‌ను ప్రారంభించి కూలీలు , పాదచారులు , యాచకులు అనేకమంది 5రూపాయలతో భోజనం తింటుండేవారన్నారు. ఎన్నికల అనంతరం టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగస్టు 15వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 100అన్నకాంటీన్‌లను ప్రారంభించనున్నా రన్నారు. పేద ప్రజానీకం ఆకలికి ఈ కాంటీన్‌లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో అన్ని మండలాల్లో అన్న కాంటీన్‌ల ఏర్పాటుకు ఎమ్మెల్యేకృషి చేస్తారన్నారు. అనంతరం అన్న కాంటీన్‌ను ప్రారంభించి కాంటీన్‌లోనే ప్రజలతో కలసి భోంచేశారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, మాజీ కన్వీనర్లు యన్నం రామచంద్రారెడ్డి, గూడా నరసారెడ్డి, యువ నాయకులు గణపం సుదర్శన్‌రెడ్డి, ఉదయగిరి మండల కన్వీనర్ బయన్న, కలిగిరి కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, వరికుంటపాడు కన్వీనర్ చంద్రా మధుసూదన్‌రావ్, సీతారామపురం కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు, దుత్తలూరు కన్వీనర్ గుండెల గురవారెడ్డి, తుమ్మల కిరణ్‌కుమార్‌నాయుడు, కొండాపురం మండల కన్వీనర్ బొట్ల గుంట హరిబాబు, యారం కృష్ణయ్యనాయుడు, మధురెడ్డి, ఉదయగిరి మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ దంతులూరి వెంకటేశ్వరరావ్, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, సొసైటీ మాజీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, నాయకులు చల్లా శ్రీనివాసులు యాదవ్, వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, చల్లా మాల్యాద్రి , పాములపాటి మాల్యాద్రి , మంచాల శ్రీనివాసులునాయుడు , ఏగినేని శ్రీనివాసులునాయుడు, బయపురెడ్డిరామకోటారెడ్డి, రామ్మోహన్, తిరుపతాచారి, దొరస్వామినాయుడు, చేబ్రోలు వసంతకుమార్, ఏగినేని శ్రీనివాసులునాయుడు తదితరులుపాల్గొన్నారు.

## కాకర్ల పై అసత్యప్రచారాలు చేస్తే ఊరుకోము



**వింజమూరు, ఆగస్ట్9, ప్రభాతవార్త :** సేవా తత్పరుడు, ఉదయగిరి నియోజకవర్గ ముద్దుబిడ్డ ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌పై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకోమని వింజమూరు టిడిపి నాయకులు హెచ్చరించారు. వింజమూరు మండల కేంద్రంలోని ప్రధాన టిడిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గొంగటి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మెట్టుకూరు చిరంజీవిరెడ్డి లు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడవకముందే వైసిపి కి చెందిన బులుగు చానల్‌లో అసత్యపు కథనాలు ప్రచారం చేసి బురదచల్లే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పినా వైసిపి నేతల్లో కానీ, వారి బులుగు చానల్‌లో కానీ నిత్యం ఏదో ఒక అసత్యపు వార్తను వండి వారుస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. కాకర్ల సురేష్ గ్రూపులను ప్రోత్సహిస్తున్నారని ఒకరికొకరు పడదని రకరకాల పుకార్లు పుట్టిస్తున్నారన్నారు. కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పనిచేసే వారే తప్ప గ్రూపు రాజకీయాలు తెలుగుదేశంలో ఉండవన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత కూడా సురేష్ సామన్యుడి వలే ప్రజల్లో కలిసి పోతూ అర్ధరాత్రి వరకు వారి సమస్యలు వింటూ ఓపికతో ప్రజల బాధలను అర్థం చేసుకుంటున్నారన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాదిరిగా తన తండ్రి, బాబాయి మరణాలను అడ్డుపెట్టుకొని అధికారంలోకి వచ్చేందుకు కోడికత్తి డ్రామా ఆడి ఇలా దుర్మార్గపు ఆలోచనలతో నిత్యం వైసిపి అధినేత వ్యవహరిస్తుంటారన్నారు. తాను ఎన్నికల్లో గెలుపొందితే స్వర్ణయుగం తెస్తానని చెప్పి ఐదేళ్ళలో దుర్మార్గపు పాలన చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడన్నారు. ఇకనైనా బులుగు చానల్ తప్పుడు ప్రచారాలు మాని ప్రజలకు మేలు చేసేలా ప్రచారాలు ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో కలిగిరి , జలదంకి, సీతారామపురం, ఉదయగిరి, మండల కన్వీనర్ లు బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, మధుసూధన్‌రెడ్డి, కప్పా ప్రభాకర్‌రాజు, బయన్న , జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, కాకర్ల వెంకట్, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## పేట తహసిల్దార్‌ను సన్మానించిన అక్బర్‌బాషా



**అనుమసముద్రంపేట, ఆగస్ట్9, ప్రభాతవార్త :** ఏఎస్‌పేట మండల తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన డి.రామకృష్ణను శుక్రవారం ఏఎస్‌పేట మండల జనసేన అధ్యక్షుడు సయ్యద్ అక్బర్‌బాషా ఆధ్వర్యంలో శాలువాలు కప్పి అభి నందించారు. అనంతరం ఎపి డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ చిత్రపటాన్ని బహూకరించారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు షేక్ అబిద్‌అలీ, భానుచంద్ర, రియాజ్, ఫిరోజ్, చంద్రారెడ్డి, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి ఏటీఎంలో ఘరానా మోసం

**ఉదయగిరి, ఆగష్టు 9, ప్రభాతవార్త:** ఉదయగిరి మండలం పుల్లాయపల్లి గ్రామానికి చెందిన జే గురునాథం ఉదయగిరి పట్టణంలోని ఒక ఏటీఎంలో డబ్బులు విత్ డ్రా చేసుకోవాలని శుక్రవారం స్థానిక బ్యాంకు ఏటీఎం నికి వచ్చారు. 11:35 సమయములో ఏటీఎంకు వచ్చిన అతన్ని అక్కడే ఉన్న మరో గుర్తుతెలియని వ్యక్తి తాను డబ్బులు విత్ డ్రా చేసి ఇస్తానని చెప్పి ఏటీఎం కార్డులను మార్చేసి మీ ఏటీఎం కార్డు పనిచేయలేదని వేరే కార్డు అతనికి అందజేసి వెళ్లిపోయాడు. గురు నారాయణ ఏటీఎం ని తస్కరించిన గుర్తుతెలియని వ్యక్తి పక్కనే ఉన్న పెట్రోల్ బంకులు అదే కార్డును వినియోగించి తన కారుకు 4500 పెట్రోల్‌ను నింపించుకున్నాడు. అనంతరం దుత్తలూరు పట్టణంలోని ఏటీఎం నుండి 40 వేల రూపాయల నగదును విత్ డ్రా చేసుకున్నట్లు గురు నారాయణ మొబైల్ కు మెసేజ్ వచ్చింది. ఈ సంఘటనపై ఉదయగిరి పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై ఇంద్రసేనారెడ్డి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మధ్యకాలంలో ఉదయగిరి పట్టణంలో వరుస దొంగతనాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎండి.ఫిరోజ్



**కావలి, ఆగస్టు 9 ప్రభాతవార్త :** కావలి ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా ఎండి.ఫిరోజ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కలిగిరి సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న ఆయనను కావలి వన్‌టౌన్ సిఐ గా నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ రాజేష్‌ను బదిలి చేశారు. ఈ సందర్భంగా సిఐ ఫిరోజ్ మాట్లాడారు. గతంలో నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోని పోలీసుస్టేషన్లలో పనిచేశానన్నారు. పోలీసుశాఖకు వన్నెతెస్తానన్నారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ కావలి ప్రజల మన్ననలను పొందుతామన్నారు.

## తెగిపడుతున్న విద్యుత్ తీగల సమస్య పరిష్కరించండి



**కలువాయి ఆగష్టు 9 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కలువాయి బస్టాండ్ సెంటర్‌లో నిరంతరం జనవాసం సంచరి స్తున్న ప్రదేశంలో రోడ్డుకి ఇరువైపుల అడ్డంగా ఉన్న విద్యుత్ తీగలు ఆ మార్గంలో లోడుతు వెళ్లే భారీ వాహనాల వల్ల విద్యుత్ తీగలు తెగిపడడంతో జనాలు భయభ్రాంతులౌతు బిక్కుబిక్కు మంటు జీవనం సాగిస్తున్నారు. ఇదే క్రమంలో శుక్రవారం లోడుతు వెళుతున్న వాహనం విద్యుత్ తీగలు తగులుకో వడంతో తీగలు తెగి రోడ్డుపైన బడ్డాయి .ఆప్రదేశంలో ఎటువంటి జనసంచారం లేకపోవడం గమనార్హం. ఇలా అనేకసార్లు హైన్స్ వైర్లు వాహనాలు తగిలి తెగిపడడంతో స్దానిక ంగా ఉన్న విద్యుత్ అధికారులకు తెలియజేసిన నామమాత్రంగానే స్పందించడం జరుగుతుందని కలువాయి జనసేననాయకులు తెలిపారు. ఈ సమస్యపై జనసేన పార్టీ మండలాధ్యక్షులు పెరకొండ మనోహర్ కార్యకర్తలు జరిగిన ప్రదేశంలో ఉండి ఈ ప్రమాదానికి మరోసారి తలెత్తకుండా అధికారులు స్పదించాలంటు పై అధికారులకు పోన్ ద్వారా మాట్లాడడం జరిగిందని వారు తెలిపారు. హరిప్రసాద్, పువ్వాడి నరేష్, ప్రవల్లిక, తదితరులు ఈ సంఘటనై స్పందించారు.

## పంచాయితి సర్పంచ్‌లకు, కార్యదర్శులకు క్షేత్రస్థాయిలో శిక్షణ



**కావలి రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త :** కావలిరూరల్ మండలంలోని గ్రామపంచాయితి సర్పంచ్‌లకు, కార్యదర్శులకు పారిశుద్యం, ఘనవ్యర్థాల నిర్వహణ, గ్రామపంచాయితీలపాత్ర మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవరోజు శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి యస్ శ్రీధర్‌బాబు, విస్తరణఅధికారి యస్‌కె అబ్దుల్ సమద్‌లు క్షేత్రస్థాయిలో పంచాయితి కార్యదర్శులకు, సర్పంచ్‌లకు శిక్షణ ఇచ్చుటకు కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామపంచాయితినందు గల యస్‌డబ్ల్యుపిసి షెడ్ మరియు క్షేత్రస్థాయిలో చెత్తను ఏవిధంగా సేకరించాలి, సేకరించిన చెత్తను ఏ విధంగా ఎరువుగా మార్చాలి. అదే విధంగా మండలంలోని సర్పంచ్‌లకు, కార్యదర్శులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.

## ఉపాధిహామీ కూలీడబ్బులు తక్షణం చెల్లించాలి



**కావలి రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త :** ఉపాధిహామీ కూలీడబ్బులు పన్నెండువారాల నుండి రాక కూలీలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని గతంలో అధికారుల దృష్టికి కూలీడబ్బుల విషయం తీసుకు వచ్చినప్పటికి ఇప్పటివరకు వేతనాలు అందలేదని వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్రకమిటి సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. కావలి పట్టణంలోని శివరామసుబ్బయ్య భవనంలో కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడారు. ప్రభుత్వం ఉపాధికి బడ్జెట్‌లు ఎనభైఆరువేలకోట్లరూపాయలు కేటాయించినా అందులో బకాయిలకు నలభైఒక్కవేలకోట్లరూపాయలు పోతుందని, ఇక నలభైఐదువేలకోట్లరూపాయలు ఏ మూలకు చాలవని తెలియచేశారు. వ్యవసాయంలో యంత్రాలు వచ్చినందున ఉపాధి దినాలు పడిపోయయాయని అందువలన కనీసం ఉపాధిపని అయినా ఉంటే వ్యవసాయ కూలీలు పచ్చడిమెతుకులైనా తినగలరని తెలియచేశారు. ఉపాధిపనులను పటిష్టంగా అమలుజరపాలని, పట్టణ ప్రాంతంలో కూడా ఉపాధిపనులు జరపాలని వారం వారం కూలీడబ్బులు ఇవ్వాలని సంవత్సరానికి రెండువందల రోజులు పని కల్పించి రోజుకు కూలీ ఆరువందలరూపాయలు ఇవ్వాలని తెలియచేశారు. పని ప్రదేశంలో దెబ్బలు తగిలిన వారికి, పాముకాటుకు గురైనవారికి వైద్యఖర్చులు ఇప్పించాలని తెలియచేశారు. ఆటోచార్జీలు, మంచినీరు ఇవ్వాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పి.సీతారామయ్య, కార్యదర్శి ఎం.రాధాక్రిష్ణయ్య, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటి సభ్యులు కె.జాన్, తదితరులు పాల్గొన్నారు.

## పొదలకూరులో పిఎం సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమం



**పొదలకూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త :** పొదలకూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమం హాస్పిటల్స్ సూపరింటెంటెంట్ డా. యు ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రతి నెల 9వ తేది నిర్వహిస్తారు. ఇందులో భాగంగా భారతీ హోమ్ కేర్ హెల్త్ సర్వీస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. భారతి హోమ్ కేర్ అనే సంస్థ 2014 సంవత్సరంలో స్థాపించబడిందని, ఇందులో పది మందితో కూడిన సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో భారతి హోమ్ కేర్ సంస్థ ఎండి జి. పవన్ కుమార్, పి. గోపికృష్ణ, జి. చంద్రశేఖర్, వై. నాగరాజు, మనీ, భారతి, సభ్యులు పాల్గొన్నారు.

## ఏకలవ్యునికి పుష్పాంజలి



**బిట్రగుంట, ఆగష్ట్9, ప్రభాతవార్తః** బోగోలు మండలం కప్పరాలతిప్ప రామాపురంలోని ఏకలవ్యుని విగ్రహానికి శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగ ఆలిండియ ఎరుకల హక్కుల పోరాటసమితి జిల్లా ప్రధానకార్యదర్శి కావాటి శ్రీనివాసులు పూలమాలలువేసి ఘనంగ నివాళులర్పించారు. ఆదివాసులకు ఏకలవ్యుడు స్ఫూర్తిదాయకమని ఈసందర్భంగ ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రామాపురం వాసులు పాల్గొన్నారు.

## వ్యవసాయంపై విద్యార్థినులకు అవగాహన



**బిట్రగుంట, ఆగష్ట్9, ప్రభాతవార్తః** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతిలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాలలో శుక్రవారంఅజాద్‌కా అమృత మహోత్సవ ఘర్‌ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగ మండల వ్యవసాయ శాఖాదికారిణి ఎస్ విజయలక్ష్మి విద్యార్థినులకువ్యవసాయం, భూసంరక్షణ మొక్కల పెంపకంపై అవగాహన కల్పించి పోటీలు నిర్వహించి బహుమతుల్ని పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయుడు గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైసిపి నేతల శాంతి ర్యాలి



**బిట్రగుంట, ఆగష్ట9, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలులో శుక్రవారం మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘుయాదవ్ ఆద్వర్యంలోనేతలు శాంతిర్యాలి నిర్వహించారు. విజయవాడ నడిబొడ్డున డాక్టర్ బిఆర్ అంబేత్కర్ విగ్రహాన్ని ధ్వంసంచేసిన ఘటనకు నిరసనగ పార్టీ కార్యాలయంనుంచి అంబేత్కర్ విగ్రహం వరకు ర్యాలి నిర్వహించి భాద్యులపై చర్యలుతీసుకోవాలని అంబేత్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీలో వేళలు తప్పక పాటించాలి



**కోవూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేసే ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన వేళలను తప్పక పాటించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని ఎన్ఎస్ఆర్ కాలనీ, తదితర ప్రాంతాల్లో జరుగుతున్న రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్డుదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్డుదారులతో పలు విషయాలపై మాట్లాడి పంపిణీ విషయమై ఆరా తీశారు.

## కాండ్ర కుటుంబాన్ని పరామర్శించిన ఎంఎల్ఎ



**బిట్రగుంట, ఆగష్ట9, ప్రభాతవార్తః** బోగోలు మండలం నాగులవరం గ్రామానికి చెందిన టిడిపినేత కాండ్ర రఘురామనాయుడు తల్లి రాఘవమ్మశుక్రవారం మృతిచెందడంతో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పరామర్శించి మృతదేహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంభసభ్యులకు తన ప్రఘాడ సానుబూతిని తెలిపారు. ఆయన వెంట మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావుటిడిపి నేతలు పాల్గొన్నారు.

## కుక్కలకు యాంటీ రాబిస్ ఇంజక్షన్లు



**చెర్లోపాలెం (కోవూరు) ,ఆగస్టు 9 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని చెర్లోపాలెం గ్రామ పంచాయతీలో ఇటీవల కాలంలో వీధికుక్కల బెడద ఎక్కువగా రావడం జరిగింది. ఈ మేరకు మండల పరిషత్ అధికారుల సూచనల మేరకు పంచాయతీ కార్యదర్శి హేమలత కుక్కలకు యాంటీ రాబిస్ ఇంజక్షన్లు వేసేలా శుక్రవారం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గ్రామంలో వీధి కుక్కలకు శిక్షణ పొందిన సిబ్బందిచే ఈ ఇంజక్షన్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## పౌష్టికాహారం తప్పక తీసుకోవాలి



**కోవూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న బాలింతలు, గర్భవతులు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిరంజన్ తెలిపారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం పీఎం ఎస్ఎంఏ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గర్భవతులకు పరీక్షలు నిర్వహించి ఈ సమయంలో వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా గ్రామాల్లో లభించే ఆకుకూరలు, పండ్లు, పాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం కూడా సమపాళ్లలో తీసుకోవాలని గర్భవతులకు సూచించారు. అనంతరం శిబిరంలో పాల్గొన్న గర్భవతులకు పండ్లు, చిక్కీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ కృష్ణమ్మ, సూపర్‌వైజర్ వి. ఉమామహేశ్వరి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## బాల్య వివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు



**కోవూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని ఏ గ్రామంలోనైనా నిబంధనలకు విరుద్ధంగా బాల్య వివాహాలు చేస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసీల్దార్ నిర్మలానందబాబా హెచ్చరించారు. కోవూరు మండలం ఎన్ఎస్ఆర్ కాలనీ ప్రాంతంలో త్వరలో బాల్య వివాహం జరుగుతుందనే సమాచారం రావడంతో అధికారులు, ఐసీడీఎస్, పోలీస్‌శాఖ అప్రమత్తమై ఆ ప్రాంతంలోని తల్లిదండ్రులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. వివాహ వయస్సు రాకుండానే ఆడపిల్లకు పెళ్లి చేస్తే వారిలో ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తడమే కాకుండా కాన్పు కూడా కష్టమయ్యే పరిస్థితి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆడపిల్లకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత , మగవారికి 21 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేయాలన్నారు. ఆ విధంగా కాకుండా ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుందని ఈ సందర్భంగా తహసీల్దార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్, గ్రామ రెవెన్యూ అధికారులు శ్రీనివాసులురెడ్డి, జ్యోతి, తదితరులు ఉన్నారు.

## ఉత్సాహంగా జరుగుతున్న క్రికెట్ పోటీలు



**గంగవరం( కోవూరు), ఆగస్టు 9 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం పంచాయతీ రామచంద్రాపురం కాలనీలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్‌సీబీ క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. ఈ మేరకు గంగవరం గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకుని ఉత్సాహ పరిచారు. ఇటువంటి క్రీడల వలన దేహదారుఢ్యం పెరగడమే కాకుండా మానసిక ఉల్లాసం కలుగుతుందని, ప్రతి విద్యారిన చదువుతో పాటు క్రీడల పట్ల కూడా మక్కువ చూపాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా గెలుపు ఓటమిలను సమానంగా తీసుకునేలా క్రీడాకారులు క్రీడాస్ఫూర్తి కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోషా, నిర్వాహకులు ఉన్నారు.

## పంచాయతీ ఆదాయాన్ని పెంచుకునేలా చర్యలు



**ఇనమడుగు(కోవూరు), ఆగస్టు 9 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ ఆదాయాన్ని ఘననీయంగా పెంచుకునేలా గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా పంచాయతీ అధికారిణి సుస్మితారెడ్డి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీలో ఉన్న చెత్త నుంచి సంపద కేంద్రం వద్ద శుక్రవారం సాయంత్రం పంచాయతీ కార్యదర్శులుకు, సర్పంచ్‌లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు చెత్త నుంచి సంపద ఎలా తయారు చేసుకోవాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉన్న గ్రీన్ అంబాసిడర్ల ద్వారా చెత్తను సేకరించి దానిని తడిచెత్త, పొడిచెత్తగా వేరు చేసి ఈ చెత్త నుంచి సంపద కేంద్రాల్లో ఆ తడి చెత్త నుంచి వర్మికంపోస్టు తయారీకి తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీకి సంబంధించిన పన్నుల వసూళ్లపై కూడా కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించి నూరుశాతం వసూళ్ల ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. ముఖ్యంగా 15వ ఆర్థిక సంఘం నిధులను ఒక ప్రణాళిక బద్ధంగా ఖర్చుపెట్టేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రజలు కూడా తమ చెత్తాచెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా ఇంటికి వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు తడిచెత్త, పొడిచెత్త రూపంలో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీరామాంజనేయులు, గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు పాటించాలి



**కోవూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే రైతులు వ్యవసాయ శాఖ సూచించే సలహాలు, సూచనలను తప్పక పాటించాలని మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి అన్నారు. కోవూరు మండలంలోని ఇనమడుగు పంచాయతీ జమ్మిపాలెం గ్రామంలో శుక్రవారం వరి పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం వరి చిరుపుట దశ నుంచి గింజ గట్టి పడే దశ వరకు ఉన్నాయన్నారు. ఇంకా వెన్ను బయటకు రాని పొలాల్లో ఆకుముడత, రెక్కల పురుగులు ఉన్నట్లయితే వేప నూనె 5 మి.గ్రా లీటర్ నీటికి కలిసి పిచికారి చేసుకోవాలన్నారు. పైరు పూత దశకు వచ్చినప్పుడు వేప నూనె వాడరాదన్నారు. దీని వలన సుంకు దెబ్బతిని గింజ పాలుపోసుకోదన్నారు. పైరు సుంకు మీద ఉన్నప్పుడు ఉదయం 10 గంటల పైన మందు పిచికారి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు శిరీషారాణి, రైతులు ఉన్నారు.

## గర్భిణి స్త్రీలకు మహాయోగ పౌండేషన్ వారి పౌష్టికాహారం



**బుచ్చి ఆగష్టు 9 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో మహాయోగ పౌండేషన్ ఆద్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం మాతృత్వ యోజన ఆవాజ్ కార్యక్రమంలో భాగంగా 70 మంది గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో కమీషనర్ రమణబాబు ,సూపరెండెంట్ డాక్టర్ పద్మజా, నగర కమీషనర్ రమణబాబు, టిడిపి నేత దొడ్ల కోదండరామిరెడ్డి, పాల్గొని గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. గత రెండు సంవత్సరాలుగా గర్భిణి స్త్రీలకు పౌష్టిక ఆహారాన్ని అందజేస్తున్నామని నిర్వాహకులు లోకేష్, రవితేజా తెలిపారు.

## వృద్ధిరేటును సాధించే దిశగా ప్రణాళికలు



**కోవూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీలో తాగునీరు పారిశుధ్యం, ప్రజారోగ్యంతో భాగస్వాములు కావాలని ఎంపీడీవో రామాంజనేయులు అన్నారు. కోవూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా పంచాయతీలో చెత్తను సేకరించడం, దానిని తడిచెత్త, పొడిచెత్తగా వేరు చేసి సంపద కేంద్రాలకు తరలించి అక్కడ వర్మికంపోస్టు తయారు చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా చేసిన వర్మికంపోస్టును రైతులకు విక్రయించి పంచాయతీ ఆదాయాన్ని ఘననీయంగా పెంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి వృద్ధిరేటును ఘననీయంగా సాధించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డీ నాగూర్‌వలి పలు విషయాలపై వీడియో ద్వారా అవగాహన కల్పించారు.

## నేడు 5 గంటల పాటు విద్యుత్ కోత



**కోవూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త :** కోవూరు ట్రాన్స్‌కో సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు రూరల్, కోవూరు టౌన్, ఇనమడుగు ప్రాంతాల్లో విద్యుత్ మరమ్మతులు చేస్తున్న దృష్ట్యా శనివారం ఉదయం 8 గంటల నుంచి 1 గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో డీఈ సతీష్ తెలిపారు. శుక్రవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్‌టీఎస్‌లోని 132 కేవీలో కూడా మరమ్మతులు చేస్తున్న దృష్ట్యా పై సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు అవగాహన చేసుకుని సహకరించాలన్నారు.

## తహసిల్దారుని కలిసిన రేబాల టిడిపినేతలు



**బుచ్చి ఆగష్టు 9 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండల తహసిల్దారుగా నూతనంగా బాద్యతలు స్వీకరించిన అంబటి వెంకటేశ్వర్లుని రేబాల గ్రామ సర్పంచ్ లఘంతోటి బాగ్యలక్ష్మీ, లఘంతోటి మస్తానయ్య దంపతులు, నాయకులు టెంకాయల సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మండలంలో పలు రెవిన్యూ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కోరారు.

## కావలిపట్టణంలో ఏకలవ్యుని కాంశ్య విగ్రహాన్ని ఏర్పాటుచేస్తాం



**కావలి, ఆగస్టు 9 ప్రభాతవార్త :** రానున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవంనాటికి కావలి పట్టణంలో ఏకలవ్యుని కాంశ్య విగ్రహాన్ని ఏర్పాటుచేస్తానని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కావలి పట్టణంలోని కళ్యాణమండపంలో శుక్రవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆదివాసిలకు ఎలాంటి సమస్య వచ్చినా అండగా ఉండి పరిష్కరిస్తామన్నారు. కష్టాన్ని నమ్ముకుని పనిచేసే నిజాయితిపరులు, ధైర్యవంతులు ఆదివాసిలని తెలిపారు. నాగరికత పెరిగేకొద్ది చేసే వృత్తులు, పనిచేసే విధానం, నడవడికనుబట్టి కులాలుగా ఏర్పడడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరూ తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. తద్వారా అందరూ ఆర్థికంగా బలపడవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్‌డిఓ వికె శీనానాయక్, తలియాకుల వెంకటేశ్వర్లు, టిడిపి కావలిపట్టణ అద్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి పట్టణ మహిళ అద్యక్షురాలు అర్షియాబేగం, నారయ్య, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాపూరు ఎస్ఐగా యం. శివ శంకర్ రావు



**రాపూరు, ఆగష్టు9ప్రభాతవార్త :** రాపూరు పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా యం. శివ శంకర్ రావును నియమిస్తూ జిల్లా ఏస్పీ జి.కృష్ణకాంత్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని పలువురు ఎస్ఐలను బదిలీ చేస్తున్న ఉత్తర్వులలో బాగంగా రాపూరులోప్రస్తుతం ఎస్ఐగా పనిచేస్తున్న జె.మాల్యాద్రీని విఆర్‌కు బదిలీ చేయగా, నెల్లూరు నార్త్ ట్రాఫిక్‌లో ఎస్‌గా విధులు నిర్వహిస్తున్న యం. శివ శంకర్ రావును రాపూరు ఎస్‌గా నియమించారు.

## షరినా కుటుంబసభ్యులకు 3 సెంట్ల ఇంటి నివేశనా స్థలం అందజేత



**రాపూరు, ఆగష్టు9ప్రభాతవార్త :** గత నెలలో డక్కిలి గురుకుల పాఠశాలలో చదుకుంటూ అనారోగ్యంతో మృతి చెందిన రాపూరుకు చెందినఅడసనపల్లి షరినా కుటుంబసభ్యులకు 3 సెంట్లు(18 అంకణాలు), ఇంటి స్థలాన్ని కేటాయిస్తూ ఇందుకు సంబందించిన పట్టాను వారి కుటుంబసభ్యులకు శుక్రవారం రాపూరు తహశిల్దార్ యం. శ్యామ సుందర్ రాజు ఆందజేశారు. గురుకుల పాఠశాలలో చదువుకుంటూ మృతి చెందిన షరినా కుటుంబసభ్యులకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 3 సెంట్ల స్థలానికి సంభందించిన పట్టాను ఆమె తల్లి ఆడసనపల్లి నిరోషా పేరు మీద ఆందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇనస్పెక్టర్ సతీష్, గ్రామ రెవెన్యూ అధికారి సందీఫ్ తదితరులున్నారు.

## నియోజకవర్గ ప్రజలందరికి పోలేరమ్మతల్లి ఆశీస్సులు ఉండాలి



**కావలి రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గ ప్రజలందరికి పోలేర మ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి కోరారు. కావలి రూరల్ మండలం పూలదరువు గ్రామంలో పోలేరమ్మతల్లిని నూతనంగా ప్రతిష్టిస్తున్న సందర్భంగా శుక్రవారం గ్రామస్తుల ఆహ్వానం మేరకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పోలేరమ్మతల్లిని దర్శించుకుని పూజాకార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు పోలేరమ్మతల్లి ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డికి ఘనస్వాగతం పలికి ఆయనను దుశ్శాలువాలతో సత్కరించడం జరిగింది.

## బకాయిలు చెల్లించకుంటే దుకాణాలు సీజ్ చేస్తాం : కమీషనర్



**బుచ్చి ఆగస్టు 9 ప్రభాతవార్త** మున్సిఫల్ దుకాణదారులు వెంటనే బకాయిలు చెల్లించాలని లేదంటు దుఖాణాలు సీజ్ చేస్తామని కమీషనర్ రమణబాబు హెచ్చరించారు. కొంతమంది దుకాణదారులు మున్సి ఫాల్టీకి సంబందించిన దుకాణాలలో ఉంటు లక్షల రూపాయాలు బకాయిలు వున్నారని వారం రోజుల లోగా బకాయిలు చెల్లించకుంటే దుకాణాలు సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. అంతే కుండా మున్సి పాల్టీ రికార్డులలో ఒకరి పేరు దుఖాణాలు మరోకరి పేరుతో ఉన్నాయని దీనిని మున్సిఫల్ అధికారులు గుర్తించడం జరిగిందని అన్నారు. పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపాల్టీ అభివృద్దికి సహకరించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ సుధీర్, మున్సిఫల్ సిబ్బంది, మహిళా పోలీసులున్నారు.

## శివాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే ఇంటూరి హామీ



**కందుకూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త** గుడ్లూరులో నూతన శివాలయం నిర్మాణ కార్యక్రమానికి శుక్రవారం గ్రామస్తులు ఆహ్వానం మేరకు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. మొదటగా కృష్ణశీలతో నిర్మించే కార్యక్రమానికి ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంబించారు. ఈ సందర్భంగా నూతన ఆలయ నమూనాను ఎమ్మెల్యే పరిశీలించారు. స్తపతి సురేంద్ర, దేవాదాయ శాఖ ఏఈ మురళీలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆలయ నిర్మాణానికి సుమారు రూ. 5కోట్ల రూపాయల అంచనా వేసినట్లు గ్రామస్తులు తెలుపగా, నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సోమానాయుడు, కొమ్మిశెట్టి కాశి, నాయకులు పువ్వాడి వేణు, మేకపోతుల రాఘవులు, చిట్యాల సుధాకర్, కొండయ్యశెట్టి, రమణారెడ్డి, రామాల జగన్ ఇంకా పలువురు పాల్గొన్నారు.

## ఆదాని వరల్డ్ స్కూల్ విద్యార్థినికి తైక్వాండ్‌లో బంగారు పతకం





**ముత్తుకూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త** కృష్ణపట్నంలోని అదాని వరల్డ్ స్కూల్ విద్యార్థిని జి. కృష్ణ జషిత రాష్ట్ర స్థాయి తైక్వాండ్ పోటీల్లో బంగారు పతకాన్ని సాధించిందని పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ సిరియాల శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల తాడిపత్రి పట్టణంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో వ్యక్తిగత, మిక్సిడ్ విభాగాల్లో తమ పాఠశాలకి చెందిన జి. కృష్ణ జసిత అండర్ 14 కేజీ స్థాయి విభాగంలో బంగారు పతకాలనీ సాధించి, జాతీయ స్థాయి పోటీలకు అర్హతసాదించిందని తెలియజేశారు. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ నుంచి సుమారు ఐదు వందల మంది పైగా విద్యార్థులు పాల్గొన్నారని తమ పాఠశాలకి చెందిన విద్యార్థినికి బంగారు పతకం రావడం గర్వకారణమంటూ విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు. అదాని వరల్డ్ స్కూల్ విద్యార్థులు విద్యలోనే కాదు క్రీడల్లో కూడా ప్రతిభను ప్రదర్శిస్తున్నారని ప్రశంసించారు. గతంలో కూడా అనేక క్రీడా ఉత్సవాల్లో పాల్గొని పాఠశాల కీర్తిని నిలబెట్టారని తెలియజేయడంలో సంతోషదాయకమన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని సహోపాధ్యాయుల్ని, వ్యాయమ ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

## వైభవంగా గరుడపంచమి గరుడసేవ



**బిట్రగుంట, ఆగష్ట్9, ప్రభాతవార్తః** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీప్రసన్నవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం గరుడపంచమిని పురస్కరించుకొని శ్రీవారికి గరడసేవ ఉత్సవాన్ని వైభవంగ నిర్వహించారు. ఏడాదికి ఒకసారి వచ్చే గరుడపంచమి సందర్భంగ శ్రీవారి గరుడ సేవకు ఉభయకర్తలుగ కావలికి చెందిన అరవ వెంకటస్వామి సతీమణి లక్ష్మమ్మ కుమారులు అరవ రాధాకృష్ణయ్య, అరవ తులసీరామ్ ఉభయ కర్తలుగ వ్యవహరించారు. ఈకార్యక్రవంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై గోవింద నామస్మరణంతో శ్రీవారిని దర్శించుకున్నారు.

## వరికుంటపాడు ఎస్ఎంసి చైర్మన్‌గ చావ లక్ష్మీనారాయణ



**వరికుంటపాడు, ఆగష్ట్9, ప్రభాతవార్తః** వరికుంటపాడు ఉన్నతపాఠశాల స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటి చైర్మన్‌గ చావ లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగ ఎన్నికైన సందర్భంగ తెలుగుదేశంపార్టీ శ్రేణులు ఆనందాన్ని వ్యక్తంచేస్తున్నారు. సుంకర సోదరుల సహకారంతో తెలుగుదేశం మండలపార్టీ కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావు, జట్‌పిటిసి సభ్యులు రావెళ్ళ నాగేద్ర సహాయ సహకారాలతో చావా లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగ సభ్యులుఎన్నుకున్నారు. ఈఎన్నిక మండలంలోని అత్యంత కీలకంగ మారడంతో మండల నేతలు అందరు కలసికట్టుగ మరొక వర్గంవారితో చర్చించిచావా లక్ష్మీనారాయణను చైర్మన్‌గాను వైస్ చైర్మన్‌గ చెనికల నారాయణమ్మను ఎన్నుకునేల ఒప్పందతో ఏకగ్రీవంగ మారింది. ఈకార్యక్రమంలోటిడిపి మండల ప్రధానకార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్, స్తానిక నేతలు పొద మాధవరావు, సుంకర రాధాకృష్ణ, నల్లగొర్ల వెంగళరావు లింగం మాలకొండయ్య, పీరయ్య, పేరిచర్ల శ్రీనివాసులు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అంకితభావం.. శ్రీనివాసరావు



**కోవూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త :** విధి నిర్వహణలో అంకితభావం చూపుతూ పై అధికారులు ఇచ్చిన సూచనలను తప్పక పాటిస్తూ ప్రతి ఒక్కరికీ శ్రీనివాసరావు ఆదర్శప్రాయుడని నెల్లూరు రూరల్ డీఎస్పీ జి. శ్రీనివాసరావు అన్నారు. కోవూరులోని సర్కిల్ కార్యాలయంలో కోవూరు సీఐగా పనిచేస్తూ పల్నాడు జిల్లాకు సీఐగా బదిలీ అయిన టీవీ శ్రీనివాస రా వుకు సన్మాన సభ నిర్వహించారు మాట్లాడుతూ శ్రీనివాసరావులో ఏదైనా నేర్చుకోవాలనే పట్టుదల, తపన ఉందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూడా చక్కగా విధులు నిర్వహించి ఉన్నతాధికారుల వద్ద కూడా మంచి పేరు సంపాదించుకున్నారన్నారు. అటువంటి వ్యక్తులను ప్రస్తుతం వస్తున్న కానిస్టేబుళ్లు ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో బుచ్చి సీఐ హైమారావు, కోవూరు ఎస్సై రంగనాథ్‌గౌడ్, ఇందుకూరుపేట ఎస్సై వీరేంద్ర బాబులు ప్రసంగించారు. అనంతరం బదిలీ అయి వెళ్లిన కోవూరు సీఐ శ్రీనివాసరావును శాలువా, పుష్ప మాల, జ్ఞాపికతో సత్కరించారు. సర్కిల్ పరిధిలోని పోలీస్ శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## కోనలో ఆధిలక్ష్మి అమ్మవారికి తొలి శ్రావణ శుక్రవార పూజలు



**పెంచలకోన(రాపూరు), ఆగష్టు9ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి పట్టమహిషి అయినశ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి శ్రావణమాసంలో వచ్చిన తొలి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం అమ్మవారికి అభిషేకం, కుంకుమ పూజ నిర్వహించారు. అమ్మవారికితిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, వినోద్ స్వామి, మధు స్వామి, నాగరాజు స్వామి తదితరులున్నారు.

## వైభవంగా లక్ష్మీ డాలర్ల పూజ



**కోవూరు , ఆగస్టు 9 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న గ్రామ దేవత నాగవరపమ్మ దేవ స్థానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి 11000 లక్ష్మీ డాలర్లతో ప్రత్యేక పూజలు నిర్వహించ ఆలయ వంశ పారంపర్య అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య తెలిపారు. ఈ నిజ శ్రావణ మాసంలో ఐదు శుక్రవా రాల పాటు ఈ ప్రత్యేక పూజలు కొనసాగుతాయని, ప్రాత: కాలమునే అమ్మవారికి అభిషేకా లు, శ్రీలక్ష్మి కుబేర డాలర్లతో పూజలు నిర్వహించ డం జరుగుతుందన్నారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా విశ్వనాథం సుబ్బరామయ్య పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాత:కాలమునే అమ్మవారికి అభిషేక పూ జలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారు అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, వంశీ స్వామి, శ్రీనివాసరావు, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏరియా వైద్యశాల సమస్యలపై మంత్రికి వినతి



**కందుకూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా అధికార పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్‌ని శుక్రవారం కందుకూరు భాజపా శ్రేణులు కలిసి ఏరియా ఆసుపత్రిలోని సమస్యలను నివేదించి సత్వర పరిష్కారం చూపించాల్సిందిగా ఆసుపత్రిని సందర్శించాల్సిందిగా కందుకూరు నియోజకవర్గ భాజపా ఇన్‌ఛార్జ్ ఘట్టమనేని హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య, పట్టణ శాఖ అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాదరావు, జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు జగన్నాథం, వైకుంఠం జిల్లా ఉపాధ్యక్షులు పీవీ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి చుండి మురళీ ధర్, ఉపాధ్యక్షులు మాల్యాద్రి నాయుడు, బొర్రా కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు మువ్వల భూషయ్య, మల్లే ఏడుకొండలు, యల్లమందయ్య, వై.రాము, నవులూరు రాజేష్, నాగినేని ప్రసాద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రకోట అయ్యప్పగుడి ఆవరణంలో గోశాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**కావలి, ఆగస్టు 9 ప్రభా తవార్త** కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామంలోని అయ్యప్పగుడి ఆవరణంలో ఏర్పాటుచేయనున్న గోశాలకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లా డారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి గోశాల ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. గోశాల ఏర్పాటు ఎంతో మంచిదని ఎమ్మెల్యే దగుమాటి తెలిపారు. అయ్యప్పగుడి ఆలయ నిర్వాహకులు, ఎఎంసి మాజీ డైరక్టర్, ప్రముఖ ఆర్యవైశ్య నేత తిరివీధి ప్రసాద్, ముస్లిం మైనార్టి నేత అలహార్, భక్తులు పాల్గొన్నారు.

## కాకాణి నోరు పారేసుకోవడం ఆపేయ్ : ఎమ్మెల్యే



**పొదలకూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త** కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఏమాత్రం సిగ్గు అనేది లేదని నిద్రలేచిన మొదలు నోరు పారేసుకోవడమే అన్యాయంగా మాట్లాడటమే విధిగా ప్రవర్తిస్తున్నారని ఇక పై నోరు పారేసుకోవడం ఆపేసుకో లేకపోతే మా ఒళ్ళు తాట తీస్తారని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కాకాణికి మాస్ వార్నింగ్ ఇచ్చారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకాణినికి తెలిసింది ఒక్కటే దోచుకోవటం.. అడ్డంగా దొరికితే భూతులు తిట్టడం ఇది ఆయన ప్రవర్తన. గత రెండు రోజులు క్రితం సోమిరెడ్డికి మేత అని సోషియల్ మీడియాలో కాకాణి పేరు మీద ప్రచారం చేయడం పట్ల సిగ్గు ఉందా అని ఆయన నిలదీసారు. వైసిపి హయాంలో పంచభూతాన్ని దోచేసి ఇప్పుడు దొంగే దొంగా దొంగా అంటూ కేకలు పెడుతున్నాడని అన్నారు. భూ ఆక్రమణకు సర్వేపల్లి నియోజకవర్గాన్ని అడ్డాగా మార్చేసాడని విమర్శించారు. వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డితో కలవడానికి ఇతనికి అపాయింట్మెంట్ కూడా ఉండదని జగన్ ఇంటి గోడ దగ్గరికి కూడా పోలేడని గత రెండు రోజుల క్రితం కూడా పొలిట్‌బ్యూరో సమావేశంలో తాను ముఖ్యమంత్రి చంద్రబాబుతో నేరుగా భేటి అయ్యానని పలు అభివృద్ధి అంశాలను చర్చించానని అధినేత దగ్గర వుండే తన బలం, ప్రాధాన్యత అని ఆయన కాకాణిని తీవ్రంగా విమర్శించారు. 2019 నుంచి 2024 వరకు రైతులకు ఏం చేసాడో వ్యవసాయ శాఖ మంత్రిగా చెప్పాలని ఉద్యానవన రైతులు కోసం 2014 – 19 మధ్య 36.74 కోట్లు ఖర్చు పెడితే వైసిపి హయాంలో 18.73 కోట్లు ఖర్చు పెట్టారని పక్కాగా లెక్కలు చెబుతున్నాయని ఆయన కాగితాలు చూపించారు. ఎంత సేపటికి కలెక్షన్లను లెక్కపెట్టుకోవడం, టోల్ గేట్లు దండుకోవడం, పదవుల కోసం కాకాపట్టి పెద్దల కాళ్ళు పట్టుకుని మంత్రి పదవి తెచ్చుకొని దొరికిన కాటికి దోచుకున్నాడని మంత్రి స్థాయిలో ఎప్పుడైనా ఒక సమీక్ష పెట్టి విధి నిర్వహించాడా అని రైతులను ఆదుకుని నష్టపరిహారం పంపిణీలో సైతం మానవత్వం లేకుండా రాజకీయం చేసాడని కాకాణిని ఘాటుగా విమర్శించారు. పొదల కూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తలచీరుమస్తాన్ బాబు, తెలుగుదేశం నాయకులు బక్కయ్య నాయుడు, భాస్కర్ రెడ్డి, సురేంద్ర బాబు, వెంకటరత్నం నాయుడు, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి ఆశీస్సులతో నదులకు జలకళ



**పొదలకూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త** గంగమ్మ తల్లి దయ తో రాష్ట్రంలో భారీ వర్షాలు కు రసి నదులన్ని జలకళ సంతరిం చుకున్నాయి. శ్రీశైలం డ్యామ్ నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు అన్ని నిండిపోయాయి. గోదావరి ప్రాజెక్టులు కూడా జలకళ సంతరించుకున్నాయి. సోమశిల జలా శయానికి కూడా రోజూ ఒక టి ఎంసి నీరు చేరుతోందని ఆయన అన్నారు. రిజర్వాయర్ల నిండా నీరు చేరడంతో జగనన్న గుండె బాధతో నిండిపోయింది. మొన్నటి దాకా చంద్రబాబు నాయుడు, కరువు కవల పిల్లలని ఇప్పుడు ఆయన కోరిక తీరలేదు. కరువుతో పాటు కరోనా కూడా రాకపోవడంతో తెగ బాధపడిపోతున్నారు. రోజూ 2 లక్షలకు క్యూసెక్కుల పైగా నీరు సముద్రంలో కలిసిపోవడానికి నిన్న నేను పొలిట్ బ్యూరో సమావేశంలో ప్రస్తావించారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా సోమశిలకు ఏడు వేలు, 8 వేలు క్యూసెక్కులకు మించి రావడం లేదు. ఆ విషయాన్ని కూడా లేవెనెత్తారు. ఈ ప్రవాహం 11 వేల క్యూసెక్కులు దాటిందన్నారు. గోదావరి, కృష్ణా నదుల ద్వారా నిత్యం 20 టీఎంసిలకు పైగా నీళ్లు వథగా సముద్రానికి పోతుంటే రాయలసీమలో మాత్రం నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో నీళ్లు అందుబాటులో ఉండి కూడా పొదలకూరు మండలంలో 12 వేల ఎకరాలు బీడు పెట్టించారు. రైతులు, రైతు ప్రయోజనాల నుంచి ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేద్దారు. ఇప్పుడు రిజర్వాయర్లన్నీ నిండు కుండల్లా మారడం శుభపరినామన్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతో పంటలు బాగా పండి రైతులు, రైతు కుటుంబాలన్ని సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నారు.

## మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి



**కావలి, ఆగస్టు 9 ప్రభాతవార్త** మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కావలి అడిషనల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ జి.విక్రంసిన్హా , స్పెషల్ మెజిస్ట్రేట్ వై.పరసురాములు పిలుపునిచ్చారు. కావలి శ్రీసాయి జూనియర్ కళాశాలలో కావలి మండల న్యాయసేవాధికారక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన మాదక ద్రవ్యాల నిర్మూలన – న్యాయవిజ్ఞాన సదస్సులో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. సమాజంలో చెడు ప్రభావాలకు లోనుకాకుండా, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ మంచిగా మెలగాలన్నారు. ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించి మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. ఈ సదస్సులో న్యాయవాది యస్‌యక్స్ .కెనడి, లీగల్ ఎయిడ్ మెంబర్ న్యాయవాది ఐ.సాయిప్రసాద్, లోక్‌అదాలత్ మెంబర్ యం.మాలకొండారెడ్డి, కళాశాల కరస్పాండెంట్ రమణారెడ్డి, ప్రిన్సిపల్ వలి, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

**నెల్లూరు క్రైం, ఆగస్టు 9, ప్రభాతవార్త** ప్రమాదవశాత్తు వాహనం ఢీకొనడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన స్థానిక పడారపల్లి సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నెల్లూరు నుండి గూడూరుకు వైపు వెళ్లే బొలెరో వాహనం టైరు పంచర్ కావడంతో అదుపు తప్పి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ ఎక్కింది. అక్కడ నిద్రిస్తున్న సుమారు 62 ఏళ్ల వయసు కలిగిన వృద్ధుడి పైకి దూసుకువెళ్లడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనపై సమాచారం స్థలానికి చేరుకొని, దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

## రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగాఅధికారులు పని చేయాలి



**నెల్లూరు, ఆగష్టు 9, ప్రభాత వార్త** విద్యుత్ వినియో గదారులకు నిరంతరాయ విద్యుత్‌ను సరఫరా చేయాలనే లక్ష్యంతో అధికారులు విధులు నిర్వహించాలని దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కే.సంతోషరావు కోరారు. నెల్లూరు విద్యుత్ భవన్‌లో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు అధికారులు, సిబ్బంది మెరుగైన విద్యుత్ సరఫరా అందించాలన్నారు. విద్యుత్ అంతరాయాలపై డివిజన్, సబ్ డివిజన్, సెక్షన్స్ స్థాయిలో సంబంధిత అధికారులు నిరంతరం సమీక్షిస్తూ వాటిని పూర్తి స్థాయిలో నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వినియోగదారులకు సేవలను అందించడంలో అలసత్వాన్ని దరిచేరనియవద్దని హెచ్చరించారు. సంస్థ పరిధిలో విద్యుత్ ప్రమాదాల నివారణకు వినియోగదారుల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. వనిఇయోగదారుని పదేపదే మీ ఆఫీస్ చుట్టూ తిప్పుకోవద్దని వారి పని వెంటనే చేసి సంస్థపై నమ్మకం కలిగించాలని కోరారు. సంస్థ పరిధిలో విద్యుత్ ప్రమాదాల నివారణకు వినియోగదారులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని వర్షం కురిసే సందర్భాల్లో విద్యుత్ స్తంభాలను తాకరాదని అంశాలపై వినియోగదారులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. సోలార్ విద్యుత్ వినియోగంపై వినియోగదారులను చైతన్య పరచాలని తెలిపారు. ఒక కిలో వాట్‌కు రూ.30,000లు , రెండో కిలో వాట్లకు రూ.60వేలు, మూడు కిలో వాట్లకు రూ.78వేల రూపాయలు ప్రభుత్వ రాయితీ పొందవచ్చని ఈ పథకం వలన గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వచ్చునని తెలిపారు. సంస్థ పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్స్ ఫెయిల్యూర్ తగ్గించేందుకు అధికారుల అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మత్తులకు గురైతే వెంటనే మార్చాలని ఆదేశించారు. ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్యూర్స్ ఎక్కువగా ఉన్నట్లయితే సంబంధిత అధికారులపై, సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అదే విధంగా సంస్థ పరిధిలో సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న విద్యుత్ బకాయిలను వసూల్లు చేసేందుకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఏపీఎస్ఎస్‌డీసీఎల్ యాప్‌ను సరళతరంగా ఉండే విధంగా అభివృద్ధి చేశామని వినియోగదారులకు అవగాహన కల్పించి డిజిటల్ పేమెంట్స్‌ను చేపించాలని కోరారు. వినియోగదారులు గూగుల్ ప్లే స్టోర్ ద్వారా మొబైల్ యాప్ డౌన్లోడ్ చేసుకుని సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించాలని వివరించారు. వినియోగదారులు విద్యుత్ అంతరాయాలు, సమస్యలపై టోల్‌ఫ్రీ నెంబరు 1912 లేదా 1800 425 155333 కాల్ చేయడం లేదా 9133331912 వాట్సప్ చాట్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా వాటిని త్వరితగతిన పరిష్కరించుకోవచ్చవని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ రెవెన్యూ అండ్ ఇంటర్నెట్ ఆడిట్ కోట శేఖర్ రాజు, ధర్మజ్ఞాని చీఫ్ జనరల్ మేనేజర్ ఓఅండ్ ఎం ఆర్. పద్మ, సూపరింటెండెంట్ ఇంజనీర్ విజయన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సోమశేఖర్‌రెడ్డి, తనమాల శ్రీధర్, ప్రసన్నకుమార్, నరేంద్రరెడ్డి, శ్రీధర్, జనార్ధన్, రమేష్ చౌదరి, బెనర్జీ, పరందామయ్య, రాఘవేంద్రం, జగదీష్, సుధాకర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సిఐల బదిలీ

**నెల్లూరు క్రైం, ఆగస్టు 9, ప్రభాతవార్త** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పలువురు సిఐలను బదిలీ చేస్తూ గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నెల్లూరు సిసిఎస్‌లో పనిచేస్తున్న కె. సాంబశివరావును బాలాజీ నగర్ స్టేషన్‌కు, సిఐడిలో పనిచేస్తున్న మద్ది శ్రీనివాసరావును సంత పేట పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. సిఐడిలో ఉన్న ఎన్. కిషోర్ బాబును ఇప్పుడు రూరల్ సర్కిల్‌కు వెంకటగిరిలో పనిచేస్తున్న జి . సంగమేశ్వర రావును నాయుడుపేట రూరల్ సర్కిల్‌కు బదిలీ చేశారు. వెంకటగిరి సర్కిల్ సిఐగా ప్రకాశం జిల్లా ఎస్సి, ఎస్టి సెల్‌లో పనిచేస్తున్న ఏ. వెంకటరమణను బదిలీ చేశారు.

## బాధ్యతలు స్వీకరించిన సిఐలు

**నెల్లూరు క్రైం, ఆగస్టు 9, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని పలు పోలీసు స్టేషన్‌లో కొత్తగా వచ్చిన ఇన్స్పెక్టర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. దర్గామిట్ట పోలీస్ స్టేషన్ సిఐగా మందా రోశయ్య, నవాబుపేట స్టేషన్ సిఐగా అన్వర్ భాష శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

## సైదాపురం బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ని కోరిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నేతలు



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 9, ప్రభాతవార్త** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా సైదాపురం మండలం టౌన్‌లోని అరుం ధతి వాడకు చెందిన మల్లా రపు వీరరాఘవులు వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో ఈ నెల 4వ తేది మరణించిన విషయంపై ఎమ్మార్పీఎస్ ఆందోళన జరిగిన అనంతరం ఇచ్చిన పలు హామీల విషయం పై ఈ నెల 8వ తేది సాయంత్రం ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగలు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్‌ని కలిసి వైద్యులు నిర్లక్ష్యం వల్ల మరణించిన మల్లారాపు వీరరాఘవులు కుటుుంబానికి న్యాయం చేయాలని వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని అదే విధంగా జిల్లాలో జరుగుతున్న పరిణామాలను వివరించి సైదాపురం ఘటన మరో ప్రాంతంలో జరగకుండా వైద్య సిబ్బంది పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత గిరిజన ఉద్యోగులపై కక్షసాధింపులు చేస్తున్న పలు విషయాలనఉ వివరించి అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వారితో పాటు ఎంఈఎఫ్ సీనియర్ నాయకులు వేగూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్ సైదాపురం మండల అధ్యక్షులు నరసింహా మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానానికి కావలి ఎంఎల్ఎచే భూమిపూజ



**జలదంకి, ఆగష్ట్9, ప్రభాతవార్తః** జలదంకి మండలం బ్రాహ్మణక్రాకలో నూతనంగ నిర్మిస్తున్న చౌడేశ్వరి అమ్మవారి దేవస్థాన నిర్మాణానికి శుక్రవారం కావలి ఎంఎల్ఎ దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి భూమిపూజ నిర్వహించారు. స్థానిక శివాలయం సమీపంలో నిర్మిస్తున్న ఆలయ నిర్మాణానికి గ్రామస్తుల కోరిక మేరకు విచ్చేసిన ఆయనకు ఘన స్వాగతం పలికిన అనంతరం వేదమంత్రోశ్చరణలమధ్య శాస్త్రోక్తంగ చేపట్టారు. దేవస్థాన చేపట్టేందుకుముందుకు వచ్చిన గ్రామస్తుల్ని ఆయన అభినందించారు. అలాగే జలదంకిలో నూతనంగ ఏర్పాటుచేసిన డిఎన్ఆర్ డయాగ్నస్టిక్స్‌ను ఆయన ప్రారంభించారు. ప్రజలకు అందుబాటులో వైద్యపరీక్షలు అందించేందుకు ఇది ఎం తో దోహదపడుతుందని ఎంఎల్ల అన్నారు. ఈకార్యక్రమంలోఎంపిపి గోచిపాతల వెంకటరమణ య్య, మండల టిడిపి కన్వీర్ పులిగుంట మధుమోహన్‌రెడ్డి, కూటమి నేతలు తల్లపనేని మధునాయుడు ,జలదంకి దగ్గుమాటి మాల్యాద్రిరెడ్డి, జలదంకి ఉపసర్పంచ్ కూరపాటి మాలకొండారెడ్డి, చిత్తాబత్తిన మస్తాన్‌రెడ్డి, పూనూరు భాస్కర్‌రెడ్డి, నక్కా మాధవరావు గంటా అశోక్, గొట్టిపాటి ప్రసాద్‌నాయడు, తదితర నేతలు పాల్గొన్నారు.

## బడుగు , బలహీన వర్గాలకు పెద్దపీట



**ఆత్మకూరు, ఆగష్ట్9, ప్రభాతవార్త** :రాష్ట్రంలో చంద్రబాబు నా యుడు సారథ్యంలోని ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమాభివృద్ధికి పెద్దపీట వేస్తుం దని ఆత్మకూరు నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌ఛార్జ్ నలి శెట్టి శ్రీధర్‌పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాదాయ భూములను ఆక్రమించిన బడాబాబుల పాలిట ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం సింహస్వప్నంలా మారిందన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి దేవాదాయ శాఖకు చెందిన ఆత్మకూరు పట్టణంలోని కొలగాని రామయ్య సత్రాన్ని బడాబాబుల కబ్జాకోరల నుండి ఈస్థలానికి విముక్తి కల్పిస్తామన్నారు. అక్కడ నివసిస్తున్న పేద బడుగు, బలహీన వర్గాలకు ఆత్మకూరు మున్సిపాల్టీ పరిధిలో పక్కా గృహాలు నిర్మిస్తామన్నారు. అక్కడ వ్యాపారాలు చేసుకుంటున్న చిరువ్యాపారులకు అదే స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి వారికి వ్యాపారాలకు అవకాశం కల్పిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి హామీ ఇచ్చారన్నారు. దీనికి ప్రతిగా మాజీ ఎమ్మెల్సీ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి కొలగాని రామయ్య సత్రం పరిసర ప్రాంతాల్లో పర్యటించి అక్కడున్న పేదలకు అండగా నిలబడతామనడం తెలిసింది. ఈసంఘటనతో బొమ్మిరెడ్డి నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియజేయాలని తాము ప్రయత్నిస్తున్నా మన్నారు. ఈస్థలానికి సంబంధించి పూర్వాపరాలకు వెళితే 1899లో ఆత్మకూరు పట్టణనడిబొడ్డులోని సర్వేనెంబర్ 1965/ఎలోని 2.65 ఎకరాల స్థలాన్ని పట్టణ అవసరాల నిమిత్తం కొలగాని రామయ్య సత్రం పేరుతో రిజిస్టర్ చేశారన్నారు. ఈ2.65ఎకరాల సింహభాగస్థలం బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, వారి బంధువుల ఆక్రమణలో ఉందన్నారు. బొమ్మిరెడ్డి బంధువులు ఆక్రమించిన దేవాదాయ శాఖకు సంబంధించిన కొలగాని రామయ్య సత్రం స్థలాన్ని కాపాడుకునేందుకు ఈప్రాంతంలో నివసిస్తున్న పేదల ముసుగులో పట్టణ ప్రజానీకాన్ని మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. కొలగాని రామయ్య సత్రం స్థలంలోబొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామి గుడి నిర్మించే సందర్భంలో అక్కడున్న పేదలను తొలగించి వేరే ప్రాంతంలో వారినివాసయోగ్యమై న స్థలాన్ని ఇచ్చారన్నారు. రాఘవేంద్రరెడ్డి చేస్తే అది న్యాయమైనప్పుడు ఇప్పుడు ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఈకార్యకలాపాలు జరిగితే అతి అన్యాయం ఎలా అవుతుందో రాఘవేంద్రరెడ్డి తెలియజేయాలని శ్రీధర్ డిమాండ్ చేశారు. రాఘవేంద్రరెడ్డి తండ్రి , మాజీ ఎమ్మెల్యే , స్వర్గీయ సుందరరామిరెడ్డి ఆత్మకూరు మెడికల్ ఆఫీసర్‌గా పనిచేసే సమయంలో ఇదే కొలగాని రామయ్యసత్రం తాలూకా గృహాల్లోనే నివాసాలుండేవారన్నారు. ఆసమయం నుండే ఆస్థలాలు మావి అనే భావనతో రాఘవేంద్రరెడ్డి ఉండడం శోచనీయమన్నారు. ఆత్మకూరు అభివృద్ధి ప్రధాత ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఈకొలగాని సత్రం గత పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.